2లో..

## ఎమ్మెల్సీగా అవకాశమిస్తే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా

టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగారెడ్డి సుందర్ రాజ్ యాదవ్




# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 104
పేజీలు : 08 | వెల: రూ.5/-
శనివారం
జనవరి 11, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


వివరాలు 2లో..



# ఎలికట్టె.. ఏడిపిస్తోంది

- కలగానే బ్రిడ్జి నిర్మాణం
- పాలకులు మారినా తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, రైతులు
- వర్షాకాలం ప్రారంభం కాకముందే బ్రిడ్జి నిర్మించాలంటున్న స్థానికులు

పార్టీలు మారుతున్నాయి.. పాలకులు మారుతున్నారు.. రోజులు.. సంవత్సరాలు గడిచిపోతున్నాయి.. అయినప్పటికీ ప్రజలకు తిప్పలు తప్పడంలేదనడానికి ప్రత్యక్ష సాక్షంగా నిలుస్తున్నారు రాయపర్తి మండలం సన్నూరు గ్రామ ప్రజలు. వరంగల్, మహబూబాబాద్ జిల్లాలకు అనుసంధానంగా గ్రామ శివారులో ఉన్న ఎలికట్టే వాగుపై బ్రిడ్జి నిర్మించకపోవడంతో అనేక గ్రామాల ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మూడు చెరువుల నీరు ఎలికట్టే వాగు ద్వారా ప్రవహించడంతో సాధారణ రోజుల్లోనే దీనిని దాటడం కష్టంగా మారుతోంది. ఇక వర్షాకాలంలో అయితే ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును దాటడం ఎవరి తరం కాదు. నీటి ప్రవాహం ఎక్కువైనప్పుడు వాహనదారులు, రైతుల బాధలు చెప్పనలవి కావు. సన్నూరు నుంచి తొర్రూరు మండల కేంద్రం వరకు దాదాపు ఆరు కిలోమీటర్ల మేర రూ.2కోట్లతో పక్కా తారు రోడ్డు నిర్మించిన పాలకులు వాగుపై బ్రిడ్జి నిర్మించడాన్ని మరిచారు. దీంతో సన్నూరు గ్రామానికి చుట్టుపక్కల గ్రామాలతో అనుసందానం లేకుండా పోయింది. అయితే వర్షాకాలం ప్రారంభం కాకముందే అధికారులు స్పందించి ఎలికట్టే వాగుపై బ్రిడ్జి నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

- వరంగల్ వాయిస్, తొర్రూరు



2లో..



## సమాజ నిర్మాణంలో పత్రికలది కీలకపాత్ర

- రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- వరంగల్ వాయిస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి



8లో..

## ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు

- ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్



8లో..

## అభివృద్ధికి కేంద్రంగా వరంగల్ నగరం

- క్రెడాయ్ ప్రాపర్టీ షోను ప్రారంభించిన మంత్రి పొన్నం
- హాజరైన ఎమ్మెల్యే నాయిని, మేయర్ సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల




8లో..

## జూపార్క్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- కాకతీయ జంతు సంరక్షణ శాలకు రెండు పులులు, అడవి దున్నలు

# ఎలికట్టే.. ఏడిపిస్తోంది



- కలగానే బ్రిడ్జి నిర్మాణం
- పాలకులు మారినా తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, రైతులు
- వర్షాకాలం ప్రారంభం కాకముందే బ్రిడ్జి నిర్మించాలంటున్న స్థానికులు

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది రాయపర్తి మండలం సన్నూరు గ్రామ ప్రజల పరిస్థితి. వరంగల్, మహబూబాబాద్ జిల్లాలకు అనుసంధానంగా గ్రామ శివారులో ఉన్న ఎలికట్టే వాగుపై బ్రిడ్జి నిర్మించకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వివిధ గ్రామాల ప్రజలు ఇక్కడి నుంచే రాక పోకలు సాగిస్తున్నా వారి ఇబ్బందులను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఎలికట్టే వాగు వద్ద మూడు చెరువులకు చెందిన నీరు కలిసి ప్రవహిస్తుండడంతో సాధారణ రోజుల్లోనే వాగు దాటడం కష్టంగా మారుతోంది. ఇక నీటి ప్రవాహం ఎక్కువైనప్పుడు వాహనదారులు, రైతుల బాధలు చెప్పనలవి కావు. రాయపర్తి మండలంలోని మైలారం, వూకల్, జగన్నాథపల్లి, బాలునాయక్ తండా, జయరాం తండా, అలాగే తొర్రూరు మండలంలోని కొమ్మనపల్లి గ్రామాల ప్రజలు ఈ వాగు గుండానే రాకపోకలు సాగిస్తుంటారు.

### రోడ్డు వేశారు..

రెండు సంవత్సరాల క్రితం రాయపర్తి మండలం సన్నూరు నుంచి తొర్రూరు మండల కేంద్రం వరకు దాదాపు ఆరు కిలోమీటర్ల మేర రూ.2 కోట్లతో పక్కా తారు రోడ్డు నిర్మించారు. అక్కడి వరకు బాగానే ఉన్నా సన్నూరు గ్రామ శివారులో ఉన్న ఎలికట్టే వాగు వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. వాగుకు అటూ..ఇటూ తారు రోడ్డు ఉన్నప్పటికీ బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడా అని స్థానికులు ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు ఎస్సారెస్పీ కెనాల్ నీరు వదలడంతో మళ్లీ ఇబ్బందులు మొదలయ్యాయి. తారు రోడ్డు వేసేప్పుడే వాగు మధ్యలో వేసిన సిమెంట్ పైపు మీదుగానే వాహనదారులు, రైతులు రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పుడు అధికంగా నీరు వస్తుండడంతో తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

### వర్షాకాలం వచ్చిందంటే..

తొర్రూరు నుంచి చింతలపల్లి మీదుగా సన్నూరు గ్రామం వరకు నిర్మించిన ఈ రోడ్డు గుండా కేవలం వేసవి కాలంలో మాత్రమే ఇబ్బంది లేకుండా ప్రయాణం సాగిస్తున్నామని స్థానికులు చెప్పకొస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఈ రోడ్డు వృథాగానే ఉంటుందని వాపోతున్నారు. వ్యవసాయ బావుల వద్దకు వెళ్ళే రైతులు వాగు ఎక్కువగా వచ్చినప్పుడు రెండు మూడు రోజులు పొలాలు, పశువుల వద్దకు వెళ్లకుండా ఇబ్బంది పడుతున్నారు. పంటలకు వేసే ఎరువుల బస్తాలు తరలించడానికి అనేక అవస్థలు పడుతున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనాలు మునిగే విధంగా ఎక్కువగా నీరు ప్రవహిస్తోందని, వాహనాలు పదేపదే రిపేర్ కు వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రి చెప్పారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలనీ స్థానికులు కోరుతున్నారు.



### పోసిన రోడ్డు వృథా అవుతోంది..:

**- తాండాల యాకయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు**

మూడేళ్ళ క్రితం తొర్రూరు డివిజన్ కేంద్రం నుంచి మా సన్నూరు గ్రామం వరకు సుమారు రెండు కోట్ల రూపాయలు వెచ్చించి తారు రోడ్డు నిర్మించారు. కానీ గ్రామ శివారులో ఉన్న వాగు వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరులా తయారైంది. ఎండాకాలంలో మాత్రమే ఈ రహదారి గుండా రాకపోకలు సాగుతున్నాయి. వర్షాకాలం ప్రారంభం అయిందంటే చాలు ఈ రోడ్డు వృథాగా తయారవుతోంది. గత ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గత 30 సంవత్సరాలపాటు ఇక్కడినుంచే ప్రాతినిధ్యం వహించినా కనీసం బ్రిడ్జి నిర్మించలేక పోయారు. ఇప్పటి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి అయినా బ్రిడ్జి కట్టిస్తుందని ఆశిస్తున్నాం.



### వెంటనే బ్రిడ్జి నిర్మించాలి..:

**- చిన్నపాక యాకయ్య, సన్నూరు**

ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మా గ్రామ శివారులో ఉన్న ఎలికట్టే వాగుపై వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి. వర్షాకాలంలో వాగు దాటడం పెద్ద టాస్క్ గా మారుతోంది. ఎస్సారెస్పీ ద్వారా నీరు వదలడంతో కష్టాలు మరింత పెరిగాయి. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి రోడ్డుకు గుంతలు పడడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మా సన్నూరు పరిధిలోని అన్ని తండల ప్రజలు ఇక్కడి నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. ఇక వ్యవసాయ దారుల బాధలు వర్ణనాతీతం. కావున ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణం చేపట్టి మా బాధలు తీర్చాలని కోరుకుంటున్నాం.

# సమాజ నిర్మాణంలో పత్రికలది కీలకపాత్ర



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సమాజ నిర్మాణంలో పత్రికల పాత్ర కీలకమైనదని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. శనివారం హనుమకొండలో వరంగల్ వాయిస్ దినపత్రిక 2025 నూతన సంత్సవర క్యాలెండర్ ను ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయుడు గడ్డం కేశవమూర్తి సంపాదకత్వంలో వెలువడుతున్న వరంగల్ వాయిస్ దినపత్రిక సంచలన వార్తలే కాకుండా సామాన్య జనానికి ఉపయోగపడే కథనాలను ఎప్పటికప్పడు నిత్యనూతనంగా వడ్డివార్చుతున్నారని కొనియాడారు.

### నిజాలను నిర్భయంగా చెప్పే వరంగల్ వాయిస్: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ వాయిస్ దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కార్పొరేటర్ శ్రీమాన్ శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాయలంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ గడ్డం కేశవమూర్తి సంపాదకీయంలో వెలువడుతున్న వరంగల్ వాయిస్ దినపత్రిక నిజాలను నిర్భయంగా చెబుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యంగా సమాజ నిర్మాణంలో పత్రికలు, మీడియా పాత్ర ఎనలేనిదని, ఆ పాత్రను వరంగల్ వాయిస్ దినపత్రిక త్రికణరణ శుద్ధిగా నిర్వహిస్తుందని కొనియాడారు. మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల మాట్లాడుతూ వరంగల్ వాయిస్ దినపత్రిక క్యాలెండర్ ఆకర్షనీయంగా తీర్చిదిద్దిన యాజమాన్యాన్ని, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వాయిస్ హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సిద్దోజు రాకేష్, డెస్క్ ఇంచార్జి గోలి రవి, తదితరులు పాల్గొన్నారు.



### సత్తా ఉన్న జర్నలిజం వరంగల్ వాయిస్ సొంతం: ఐలాపురం వేణుచారి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ వాయిస్ పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను విశ్వబ్రహ్మణ యూత్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఐలాపురం వేణుచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగున పడ్డ సమస్యలను వెలికి తీసి ప్రజల ముందుంచి పరిష్కారాలు చూపిన పత్రిక వరంగల్ వాయిస్ అని అన్నారు. ఒత్తిళ్లను సైతం లెక్కచేయకుండా వార్తను నిర్భయంగా ప్రచురించే సత్తా ఉన్న జర్నలిజం వరంగల్ వాయిస్ కు సొంతమని కితాబిచ్చారు. పదకూర్పు, వాఖ్య నిర్మాణం, చాలా క్షుణ్ణంగా విపులంగా చెప్పడం గొప్ప విషయమన్నారు. పత్రిక దినదినాభివృద్ధి చెందాలని కోరుతూ ఆణిముత్యాల లాంటి వరంగల్ వాయిస్ జర్నలిస్టులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ అధ్యక్షుడు నారాయణగిరి రాజు, సుధీర్, రచన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా అవకాశమిస్తే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా

- టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే టీచర్ల సమస్యలపై గళమెత్తుతానని కుడా మాజీ చైర్మన్, నల్గొండ, వరంగల్, ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా హనుమకొండలోని అశోక కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రతినిధిగా, ఉద్యమకారుడిగా, అధ్యాపకుడిగా పని చేస్తున్నటువంటి తనకు ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన ఉందన్నారు. ఆ సమస్యలను పరిష్కరించడానికి వరంగల్, నల్గొండ, ఖమ్మం టీచర్ల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు. ఏ పార్టీలతో సంబంధం లేకుండా ఇండిపెండెంట్ గానే బరిలో నిలుస్తానని, ప్రభుత్వ, ప్రైవేటు అధ్యాపకులు, ఉపాధ్యాయులు భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ప్రతి ఒక్కరికి అనేక సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యల పట్ల పూర్తి అవగాహనతో ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేతలు మూగల కుమార్ యాదవ్, సతీష్, పులి శ్రీనివాస్, చిరంజీవి, నాయకులు, అధ్యాపకులు, వివిధ బీసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

3
WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శనివారం, జనవరి 11, 2025

# వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం

## ● అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహనీయులు వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్య్ర ఉద్యమంలో భాగంగా వడ్డే ఓబన్న నిర్వహించిన పాత్ర, ఆయన జీవిత చరిత్రను జిల్లా వెనుకబడి తరగతుల అధికారి చదివి వినిపించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తొలితరం స్వాతంత్య్ర సమరయోధుడైన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు. తొలితరం స్వాతంత్య్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. మహనీయులు చేసిన గొప్ప పనులను స్మరించుకోవడం వల్ల వారు అందించిన స్ఫూర్తి, విలువలు తెలుస్తాయన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. స్వార్థ ప్రయోజనాలతో బ్రతికే సమాజంలో ఆనాటి కాలంలోనే ఆయన నిస్వార్థంగా మంచి విలువలను పాటిస్తూ దేశం కోసం పోరాటం చేశారన్నారు. ఓబన్న నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం చేస్తూ గడిపారని ఆయన చేసిన సేవలను గుర్తు చేసు కోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి నరసింహస్వామి, జడ్పీసీఈఓ పురుషోత్తం, మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాసరావు, వడ్డెర సంఘం జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పలువురు బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, నల్లబెల్లి :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లి గ్రామ పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల నూతన సంవత్సర క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. స్థానిక పాఠశాల హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ఎంపీడీఓ జి.నరసింహమూర్తి, ఎంఈఓ అంబి వసంత ముఖ్య అతిథులుగా హాజరై పాఠశాల క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరితో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, మాజీ సర్పంచ్ లు గోనె శ్రీదేవి, ఆసం చంద్రమౌళి, నాగరాజుపల్లి, మామిండ్ల వీరయ్యపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శులు డాక్టర్ విష్ణు, సుధాకర్, పాఠశాల సహోపాధ్యాయులు ఉడుత రాజేందర్, కునమల్ల రాజన్ బాబు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా పీఆర్టీయూ మండల అధ్యక్షుడు నకిరెడ్డి మహేందర్, ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్ కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఫొటోలతో క్యాలెండర్లను తయారుచేయించడమే కాకుండా ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఉపాధ్యాయుడిగా నియామకమై, తాను తీసుకున్న మొదటి జీతం నుంచి క్యాలెండర్స్ అందజేసిన ఉపాధ్యాయుడు రాజన్ బాబు ను ప్రత్యేకంగా అభినందించి, సన్మానించి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నకిరెడ్డి మహేందర్, ఉడుత రాజేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ ఎరుకల వెంకటలక్ష్మ, మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి, ఆసం చంద్రమౌళి, ఉపాధ్యాయులు రాజన్ బాబు, అశోక్, గిరిధర్ పాల్గొన్నారు.



# ఏకశిలలో వైభవంగా ముగ్గుల పోటీలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ కొత్తవాడలోని ఏకశిల మహిళా జూనియర్ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం రంగోళి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులతో కళాశాల ఆవరణలో కనులవిందుగా రంగురంగుల ముగ్గులతో సంక్రాంతి పండుగను తలపించేలా ముగ్గులను వేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ డా.గౌరు తిరుపతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతి మన హిందూ సాంప్రదాయం, సంస్కృతిని తెలియజేసే పండుగ అని అన్నారు. విద్యార్థినులు జీవితం రంగుల హరివిల్లుగా ఉండాలని కోరుకుంటూ విద్యార్థినుల ప్రతిభను ప్రశంసిస్తూ వారికి బహుమతులను అందజేశారు. ఈ వేడుకలో కళాశాల డైరెక్టర్ ముచ్చా జితేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ సుధాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## ➲ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులు 17,514 మంది ఉన్నారని వెంటనే ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, 78 క్యాడర్లకు క్యాడర్ ఫిక్స్ చేసి బేసిక్ వేతనాలు అమలు చేయాలని డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ డాక్టర్.రవీందర్ నాయక్ కు శనివారం వినతిపత్రం అందజేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో సంఘ నేతలు డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ (డీహెచ్.) డాక్టర్.రవీందర్ నాయక్ ను కలిసి సమస్యలను వివరించారు. ఎన్.హెచ్.ఎం ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్స్,హెల్త్ ఇన్సూరెన్స్, ఈఎస్ఐ సౌకర్యం, 180 రోజుల వేతనంతో కూడిన మహిళా ఉద్యోగులకు సెలవులు మంజూరు చేయాలని, ఏడు నెలల పీఆర్సీ, ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, ఎన్.హెచ్.ఎం ఉద్యోగులందరికీ సంవత్సరానికి 35 క్యాజువల్ లీవ్స్ మంజూరు చేయాలని కోరారు. ఉద్యోగులందరికీ 30 శాతం వెయిటేజ్ వర్తింపజేయాలని, తదితర సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల అంజి, వరంగల్ అర్బన్ హెల్త్ సెంటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ చీఫ్ అడ్వైజర్ వైకుంఠం, ఎం.శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికల పాత్ర చాలా గొప్పది

## శాయంపేట సీఐ రంజిత్ రావు

## వరంగల్ వాయిస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సీఐ, దామెర ఎస్సై




**వరంగల్ వాయిస్, దామెర :** నూతన ఒరవడితో ప్రజాసమస్యలే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతున్న ప్రజా గొంతుక వరంగల్ వాయిస్ దినపత్రిక 2025 సంవత్సరపు నూతన క్యాలెండర్ ను శనివారం శాయంపేట సీఐ రంజిత్ రావు, దామెర ఎస్సై అశోక్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో పత్రికల పాత్ర చాలా గొప్పదైనదని, దీనికి ప్రతిరూపంగా వరంగల్ వాయిస్ దినపత్రిక ప్రజాసమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తుందని కొనియాడారు. అనంతర ఎస్సై అశోక్ మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణానికి పత్రికలు స్తంభాల వంటివన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వాయిస్ దామెర రిపోర్టర్ శ్రీకాంత్, పోలీసు కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని యువకుడిని తల్లికి అప్పగించిన పోలీసులు



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్ఎం కొత్తపల్లి గ్రామానికి చెందిన బిల్ల కంటి సుకోపాల, భర్త సంపత్ రావు అను మహిళ వారి మతిస్థిమితం లేని కుమారుడైన బిళ్ల కంటి విన్నునుకరీంనగర్ లోని వికలాంగుల వసతి గృహం నుంచి వారి స్వగ్రామానికి తీసుకెళుతుండగా పరకాలలో తన కుమారుడు తప్పిపోయాడు. దీంతో ఆ మహిళ పోలీస్ స్టేషన్ కు వచ్చి పరకాల సీఐ క్రాంతి కుమార్ కు ఫిర్యాద్ చేశారు. దీంతో సీఐ సీసీ కెమెరాలు చెక్ చేయించి సదరు మతిస్థిమితం లేని యువకుడిని పట్టుకొని తల్లికి అప్పగించారు. దీంతో సీఐ, పరకాల పోలీలసులకు ఆ మహిళ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది. ఈ కేసులో ప్రతిభ కనబరించిన కానిస్టేబుల్ ఎస్.నాగరాజు హోంగార్డ్ సుధాకర్ లను సీఐ క్రాంతి కుమార్ అభినందించారు.

# సంక్రాంతికి ఊరు వెళ్తున్నారా.. జరభద్రం

## రూరల్ సీఐ ఎడబెల్లి శ్రీనివాస్ రెడ్డి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** సంక్రాంతి పండుగకు పిల్లలకు సెలవులు ఉండడంతో చాలామంది ప్రయాణాలు చేస్తుంటారు. ఇదే అదునుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊర్లోకి వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని జనగామ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా దొంగతనాలు జరగకుండా ఉండేందుకు నిరంతరం పోలీసులు అప్రమత్తంగా ఉంటున్నారని ఆయన అన్నారు. రాత్రి సమయంలో వీధుల్లో గస్తీని ముమ్మరం చేశామన్నారు. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. దూర ప్రయాణాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా ఫోన్ నెంబర్ ను సంబంధిత పోలీస్ స్టేషను అధికారులకు తెలిపాలని సూచించారు. దీంతో వారు వెళ్లే పరిసర ప్రాంతాల్లో గస్తీని ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారుల రఘునాథపల్లి, చిన్న పెండ్యాల, నిడిగొండ, నెల్లుట్ల బైపాస్ వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ద్విచక్ర వాహనాలు కారులను ఇంటి ఆవరణంలోనే పార్కింగ్ చేసుకోవాలని రోడ్డుపై ఉంచకూడదని సూచించారు. ఎక్కడైనా అనుమానితులు కనబడితే వెంటనే పోలీసులకు 100 నెంబర్ కు ఫోన్ సమాచారం అందించాలని కోరారు... ఇటీవల దొంగతనాలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శనివారం, జనవరి 11, 2025

## ఏకశిల ప్రైమ్ లో సంక్రాంతి వేడుకలు



**వరంగల్ వాయిస్, దామెర :** దామెరలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పతంగులు ఎగురవేస్తూ రకరకాల రంగవల్లులతో పాఠశాల ప్రాంగణంలో సందడి చేశారు. పాల పొంగులు, భోగి మంటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థి దశలో ఇలాంటివి చాలా అవసరమని, వివిధ వేషాధారణలతో వచ్చిన విద్యార్థులను, రంగవల్లులు, పతంగులు ఎగరవేసే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాఫ్ ఇంచార్జి విజయ్ కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ వేదలో సంక్రాంతి సంబరాలు..



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని పెద్ద కోడెపాక గ్రామానికి చెందిన శ్రీ వేద పాఠశాలలో శనివారం అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లులు ముగ్గుల పోటీలో పాల్గొని చూడ చక్కని రంగవల్లులతో అలరించారు. అదేవిధంగా పిల్లలకు భోగి పండ్లతో ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రులు మార్క అరుణ, జ్యోతి, రాజేశ్వరి, దేవిక, దేవేంద్ర, అనిత, భవాని, ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, కీర్తి రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అరవింద పబ్లిక్ స్కూల్ లో రంగవల్లుల పోటీలు



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 42వ డివిజన్ రంగశాయిపేటలోని అరవింద పబ్లిక్ స్కూల్ లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం రంగవల్లుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాలైన రంగులతో ముగ్గులను వేసి పాఠశాల ఆవరణాన్ని శోభాయమానం చేశారు. పండుగల విశిష్టతను తెలిపే సందేశాత్మకమైన రంగవల్లులే కాకుండా రకరకాల చుక్కల ముగ్గులు, రథం ముగ్గులు వివిధ రకాల డిజైన్లతో కూడిన ముగ్గులను వేశారు. ఉత్తమ ముగ్గులను వేసిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు ప్రదానం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు పండుగ విశిష్టతను తెలుసుకునేలా ఇలాంటి చక్కని రంగవల్లులను వేసి తమ సృజనాత్మకతను చాటుకోవడం అభినందనీయం అన్నారు. ప్రతిఏటా ఇదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు కె.అశ్విని, ఏ.నర్మద, దివ్యశ్రీ, యాస్మిన్, స్వప్న, రజిత, ఆఫ్రిన్, సిమ్రాన్, సుస్మిత, స్పందన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం

### ➲ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, రేగొండ :** రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం చేపట్టినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో రూ.5 లక్షలతో నిర్మించనున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, అధికారులు ,కాంగ్రెస్ నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు వేదికలో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 23 మంది కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ.23,02,668 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎంపీడీవో ఏం వెంకటేశ్వరరావు, తాసిల్దార్ కార్యాలయ ఆర్ఐ జూపాక నరేష్ కుమార్, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గూటోజు కిష్టయ్య, సొసైటీ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, జడ్పీటీసీ సాయిని విజయ ముత్యం, జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, ఎన్ఎస్ఆర్ అధినేత నాయినేని సంపత్ రావు, పుల్లూరి బాబురావు, ఆలయ చైర్మన్ ముల్కనూరు భిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షులు సూరం వీరేందర్, మటిక సంతోష్ గ్రామ కమిటీ అధ్యక్షులు వైనాల ప్రభాకర్, నిమ్మల విజేందర్, కానుగుల తిరుపతి, బైకని కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జోరు సుదర్శన్, ముడుపు అశోక్ రెడ్డి, పత్తి ప్రభాకర్, మేకల భిక్షపతి, లింగంపల్లి రామారావు, కట్టంగూరు మనోహర్ రెడ్డి, బోట్ల సుధాకర్, బొల్లెపల్లి చంద్రమౌళి గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి, గండి తిరుపతి గౌడ్, రమణ తిరుపతి, ముద్దమల్ల రవి, తోకల సురేందర్ రెడ్డి, ఎస్సారెస్పీ మాజీ చైర్మన్ నడిపెల్లి వెంకట్రావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ సాబీర్, మాజీ సర్పంచులు సూదనబోయిన ఓం ప్రకాష్, నాంసాని రాంబాబు, బొజ్జం రవి, సూర మహేందర్, కట్ల మధుసూదన్ రెడ్డి, జంగిటి సుధాకర్, సునీత రవీందర్, బండారి కవిత దేవేందర్, ముడుతనపల్లి శంకరయ్య, పాతపెల్లి సంతోష్, ఉప సర్పంచ్ రాజు, అమ్ముల రాజయ్య, అంబాల చందు గౌడ్, మాజీ ఎంపీటీసీలు మైస భిక్షపతి, పట్టేం శంకర్, దుగ్యాల రాజేశ్వరరావు, చిగురు మామిడి కుమారస్వామి, బోట్ల కవిత రవి సామ్రాట్, కాంగ్రెస్ మండల నాయకులు వావిలాల రమేష్, మండల యూత్ అధ్యక్షుడు కోకిల క్రాంతి, యూత్ నాయకులు బోయిని తిరుపతి, అచ్చ దేవేందర్, ముదురుకొల్ల తరుణ్, పున్నం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు శనివారం లక్నవరం, రామప్ప, గణపేశ్వరాలయం, కట్టమ్మ దేవాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ విజ్ఞాన విహారయాత్రలకు తీసుకుపోవడం వలన వారికి పరిసరాలపైన, సంస్కృతి పైన, ప్రాచీన కట్టడాలపైన, ప్రకృతిపైన ప్రత్యక్ష అనుభూతి కలుగుతుందని, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందనీ, ఒత్తిడి గుండె జబ్బులు, అధిక రక్తపోటుకు రాకుండా దోహదపడుతుందనీ, మానసిక ఆరోగ్యం మెరుగు పడిందనీ, మానసిక ప్రేరణను పెంచుతుందనీ, కుటుంబ సంబంధాలు మెరుగుపడతాయని, ఆనందాన్ని పెంచుతుందని, సెలవులు పని భారం కారణంగా ఏర్పడే సమగ్రతను తగ్గిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు బత్తుల రవీందర్, కంచరాజు కుమార్, రమేష్. విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతల్ శివిర్ లో మంత్రి సీతక్క



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** రాజస్థాన్ లోని ఉదయపూర్ లో కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న చింతల్ శివిర్ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. మంత్రి సీతక్క తో పాటు వివిధ రాష్ట్రాల మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల విప్లవ పోరాట మహాయోధుడు లెనిన్

### ➲ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి




**వరంగల్ వాయిస్, నర్సంపేట :** ప్రపంచ పీడిత ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన విప్లవ మహాయోధుడు సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ చిర్ర సూరి అన్నారు. శనివారం సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద జనవరి 21న హైదరాబాదులో జరుగు "లెనిన్ శత వర్ధంతి సభ" జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం చిర్ర సూరి మాట్లాడుతూ రష్యాలో జార్ చక్రవర్ దోపిడీ అణిచివేతలకు వ్యతిరేకంగా, మట్టి మనుషులైన రష్యన్ ప్రజలను విప్లవకారులుగా మార్చి, ప్రపంచంలో మొట్టమొదటి విప్లవ సోషలిస్టు రాజ్యాన్ని ఏర్పాటు చేశాడని అన్నారు. చిన్నతనం నుంచి కష్టపడుతూ ఉన్నత విద్యను అభ్యసించి తాడిత, పీడిత ప్రజల కోసం అనేక విలువైన పుస్తకాలను అద్భుతంగా రచనలు చేశారని గుర్తు చేశారు. లెనిన్ జీవితాంతం చేసిన కృషి, రచనలు ప్రపంచ పీడిత ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. భారతదేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న సామ్రాజ్యవాద నయా ఉదారవాద ఆర్థిక విధానాలు దేశ ప్రజల మూలుగులను జలగళ్ల పీల్చుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది శ్రమజీవులు తమ శ్రమను అమ్ముకొన్న వస్తున్న సంపాదన తమ కుటుంబాల పోషణకే సరిపోవటం లేదని అప్పుల పాలై ఆత్మహత్యలు లేదా వలసలు పోవడం జరుగుతుందన్నారు. మరోవైపు దేశంలో క్రోనీ కాపిటల్ లిస్టులు దేశ సంపదలో 80 శాతం తమ సొంత సంపాదనగా మార్చుకోవటానికి మోడీ సర్కార్ సంపూర్ణంగా సహకరిస్తుందన్నారు. రోజురోజుకి పెరుగుతున్న పేద, ధనిక అంతరాలను నిర్మూలించడానికి లెనిన్ చూపిన సోషలిస్ట్ విప్లవమే ఏకైక పరిష్కారమని అన్నారు. అందుకు లెనిన్ అన్ని వర్గాల పీడిత ప్రజలకు పోరాట దిక్సూచిలా నిలిచాడని కొనియాడారు. హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 21న జరుగు లెనిన్ శత వర్ధంతి సందర్భంగా నిర్వహించే సభకు మాస్ లైన్ ఆల్ ఇండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ తో పాటుగా భార్గవ, ఎన్.వేణుగోపాల్, కేజీ రామచంద్రం, పోటు రంగారావు తదితరులు ప్రసంగించనున్నారని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై దీని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు మైదం పాణి, నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు, పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, డివిజన్ నాయకులు ధార లింగన్న, జవహర్ లాల్, జి.రవి, పృథ్వీరాజ్, శేఖర్, కుమార్, అశోక్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

### ➲ తౌటం ఝాన్సీరాణి-రవీందర్

### ➲ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నేత కార్మికుల స్థితిగతులను అర్థం చేసుకొని నేతన్న భరోసా, నేతన్న పొదుపు, నేతన్న బీమా అనే మూడు పథకాలకు శ్రీకారం చుట్టి రూ.168 కోట్ల నిధులను కేటాయించడం జరిగింది. ఇందుకు చేనేత కార్మికుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు, చేనేత జౌళి శాఖ డైరెక్టర్ శైలజ రామయ్యర్ లకు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి, రాష్ట్ర కాంగ్రెస్ కోఆర్డినేటర్ తవుటం రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి చేనేత పారిశ్రామికులతో కలిసి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం రేవంత్ రెడ్డి చిత్రపటంతో చేనేత కార్మికులు ర్యాలీ నిర్వహించారు. చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాలతో చేనేత కార్మికుడు మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5లక్షల బీమా చెల్లించడం జరుగుతుందని, ప్రతి చేనేత కార్మికుడికి సంవత్సరానికి రూ.18 వేలు, సహాయకుడికి రూ.6 వేలు ఇంటెన్సివ్ కింద చెల్లించడం జరుగుతుందన్నారు. చేనేత సంఘాలకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు కూడా చెల్లించబడడం ద్వారా సంఘాలు మరింత బలోపేతమవుతాయన్నారు. ఈ పథకాల ద్వారా నిరుపేద చేనేత కార్మికులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలియజేశారు. చేనేత సంఘం మేనేజర్ సామల దామోదర్, నామని రమేష్, చేరాల కిషన్, మహేశ్వరపు రాజమౌళి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.





## చేనేత కార్మికులకు సర్కార్ చేయూత



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత, మగ్గం కార్మికులకు అనుబంధ సంఘాల సంక్షేమం కోసం రూ.168 కోట్ల చేనేత పొదుపు నిధి, చేనేత భద్రత, చేనేత భరోసా పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందని పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుడు కంచనపల్లి సొసైటీ మాజీ చైర్మన్ రాపోలు రామ్మూర్తి హర్షం వ్యక్తం చేశారు. శనివారం కంచన పెల్లి గ్రామంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పద్మశాలి కార్మికులు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఇచ్చిన మాటను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని ఆయన అన్నారు. హైదరాబాదులో జరిగిన పద్మశాలి చేనేత కార్మికుల సమావేశంలో ఆయన ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. చేనేత అభయాస్తం పథకం అమలుకు నిర్ణయం పట్ల చేనేత సంఘాల్లో ఆనందోత్సవాలు నెలకొన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీసీ కారంపూడి వెంకటనర్సు, నాయకులు లక్ష్మీనారాయణ, అమృతం అంజయ్య, కారంపూడి సుధాకర్, రవికుమార్, అశోక్ చిన్న, సిద్ది రాములు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం




**వరంగల్ వాయిస్, శాయంపేట :** చేనేత కార్మికులకు నూతన సంవత్సర కానుకగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మూడు పథకాలను ప్రవేశపెట్టిన సందర్భంగా శనివారం శాయంపేట బస్టాండ్ కూడలిలో, గ్రామాలలో చేనేత కార్మికులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో ఒకటి తెలంగాణ నేతన్న పొదుపు (త్రిఫ్ట్ ఫండ్) లో కార్మికుడి వేతనంలో నుంచి 8% జమ చేస్తే ప్రభుత్వం వారు 16% జమ, రెండోది తెలంగాణ నేతన్న భద్రత (బీమా)లో కార్మికుడు చనిపోతే రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించడం, ఇందులో కార్మికుడికి వయసులో ఎలాంటి పరిమితి లేకుండా చేయడం జరుగుతుంది. మూడోదినేత కార్మికులకు వేతన ప్రోత్సాహకం కింద సంవత్సరానికి కార్మికుడికి రూ.18000, అనుబంధ కార్మికుడికి రూ.6000లు చెల్లించడం జరుగుతుంది. ఈ 3 పథకాలను ప్రవేశపెట్టి చేనేత కార్మికులకు భరోసా కల్పించినందుకు పద్మశాలి సంఘం నాయకులు, చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాయంపేట చేనేత సహకార సంఘం చైర్మన్ మామిడి శంకర్ లింగం, డైరెక్టర్స్ రంగు ఆనందం, బూర లక్ష్మీనారాయణ, దాసరి సమ్మయ్య, దిడ్డి ప్రభాకర్, బాసాని పద్మ, మెండు సమ్మక్క, పద్మశాలి రాష్ట్ర నాయకులు సామల మధుసూదన్, కార్మికులు పాల్గొన్నారు.

## టేకుమట్ల మండల కేంద్రంలో..



**వరంగల్ వాయిస్, టేకుమట్ల :** టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకన్న పిలుపు మేరకు టేకుమట్ల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి చేనేత కార్మికుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ నేతన్న పొదుపు పథకం, తెలంగాణ నేతన్న భరోసా పథకం, తెలంగాణ నేతన్న భద్రతా పథకం, జీవో నంబర్ 3 ద్వారా రూ.163 కోట్ల నిధులు విడుదల చేసిన సందర్భంగా టేకుమట్ల చౌరస్తాలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు మాచర్ల మహేందర్, కార్యవర్గం, చేనేత కార్మికుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం చేనేత కార్మికుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి స్థానిక ఎస్ఐ బి.అశోక్ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని చౌరస్తాలో వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఫోర్ వీలర్స్ వాహనదారులు సీటు బెల్టు ధరించాలని, వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, యువకులు అతివేగంగా వాహనాలను నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతోమంది యువకులు తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని, వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడిపినట్లయితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కార్యాలయం నుంచి ఏఎంవీఐ సుందర్ నాయక్, శ్రీనివాస్, మొగుళ్లపల్లి ఏఎస్ఐ రాజేశం, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత బతుకుల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్

### ● చిప్ప వెంకటేశ్వర్లు నేత



**వరంగల్ వాయిస్, వరంగల్ :** టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి శ్రీనివాస్ పిలుపు మేరకు శనివారం వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేనేత కార్మికులకు వరాల జల్లు కురిపించిన సందర్భంగా వారి చిత్ర పటాలకు టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత ఆధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించారు. తెలంగాణ నేతన్న పొదుపు పథకం, తెలంగాణ నేతన్న భరోసా పథకం, తెలంగాణ నేతన్న భద్రతా పథకం ప్రకటించి రూ.163 కోట్లను జీఓ నెంబర్ 3 ద్వారా విడుదల చేసిన సందర్భంగా కొత్తవాడ మార్కండేయ దేవాలయం ఆర్చి నుండి గోపాలస్వామి గుడి జంక్షన్ కొండాలక్ష్మణ్ బాపూజీ విగ్రహం వరకు డీజే పాటలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు, మాక్స్ సంఘాల అధ్యక్షులు, పద్మశాలి సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు నేత మాట్లాడుతూ చేనేత కార్మికుల బతుకుల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కొండా సురేఖకు తెలంగాణ చేనేతల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఆడెపు రవీందర్, చేనేత సహకార సంఘాల సమాఖ్య అధ్యక్షులు పంతగాని శ్రీనివాస్, కొలిపాక మదనయ్య, కాంగ్రెస్ పార్టీ 23వ డివిజన్ అధ్యక్షులు దామెర రాజ్ కమల్, కూచన ఓదెలు, ఎలుగం పెద్ద భద్రయ్య, చిన్న భద్రయ్య, బూర వేణుమాధవ్, ఎలుగం సాంబయ్య, మాచబత్తుల కుమారస్వామి, ఆడెపు రవి, ఎలుగం శ్రీకాంత్, దాసరి భాస్కర్, వలుస కిరణ్, కోట మల్లయ్య, వావిలాల భిక్షపతి, కూచన సారయ్య, బొల్లు సతీష్, మండల శంకర్, బాసాని కరుణాకర్, మంత్రి కమలాకర్, దాసరి రాజశేఖర్, పిట్ట రాములుతో పాటుగా 500 మంది చేనేత కార్మికులు పాల్గొనడం జరిగింది.

## బీజేపీ మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్ రెడ్డి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా ఉప్పుగల శ్రీకాంత్ రెడ్డి శనివారం ఎన్నికయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా ఎన్నికల అధికారి పెద్దోళ్ల గంగారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా పెద్దాపూర్ గ్రామానికి చెందిన గట్టు వేణు ఎంపికయ్యారు. ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి గతంలో మండల ప్రధాన కార్యదర్శి బాధ్యతలు నిర్వహించారు. నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల శ్రీకాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తన ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు రావు పద్మ, పరకాల నియోజకవర్గం కాంటెస్టెంట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాదరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, జయంతి లాల్ కొండి జితేందర్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్, గురజాల శ్రీరామ్ రెడ్డిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యకర్తలతో మమేకమై కలిసి పని చేస్తానన్నారు

# బీజేపీ యువ కార్యకర్తకు పట్టం

## మండలాధ్యక్షుడిగా దివాకర్



**వరంగల్ వాయిస్, నడికూడ :** భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మండలానికి నూతన అధ్యక్షుడిగా పార్టీ యువ నాయకుడు ఎరుకల దివాకర్ నియమితులయ్యారు. మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన దివాకర్ విద్యార్థి దశ నుంచి నాయకుడిగా ఎదిగారు. బీజేపీ అనుబంధ సంస్థ ఏబీవీపీ పరకాల పాలిటెక్నిక్ కళాశాల ప్రెసిడెంట్ గా, బీజేవైఎం పరకాల మండల ప్రధాన కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. విద్యార్థి నాయకుడిగా పరకాల పాలిటెక్నిక్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని అనేక ఉద్యమాలు చేశారు. ఏబీవీపీ నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నాయకుడిగా గత ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనకు, జిల్లా పార్టీ చేపట్టిన అనేక ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. పార్టీ నిరసన కార్యక్రమాల్లో భాగంగా అసెంబ్లీ , జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడి వంటి కేసుల్లో అరెస్టయ్యారు. పార్టీ ఆదేశాల ప్రకారం హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారు. ఈ సందర్భంగా దివాకర్ మాట్లాడుతూ బీజేపీ నడికూడ మండల అధ్యక్షుడిగా నియమించినందుకు గాను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, పరకాల నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డిలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని ఆదివారం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో నడికూడ మండల కేంద్రం నుంచి రాయపర్తి గ్రామంలోని స్వామి వివేకానంద విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు హాజరవుతారని పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా, మండల, బూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పండగకు ఊరెళ్తున్నారా.. జాగ్రత్త



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** పండగకు ఊరెళ్లే జాగ్రత్తలు పాటించాలని పట్టణ, గ్రామ ప్రజలకు నర్సంపేట పోలీసులు సూచించారు. మీ ఇంటి భద్రత గురించి ఆలోచించి పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. ఊరుకు వెళ్లే ముందు పేపర్ పాల ప్యాకెట్ వాళ్ళను మీరు వచ్చేవరకు రావద్దని చెప్పాలని, ఇంట్లో విలువైన వస్తువులు పెట్టకుండా లాకర్లలో పెట్టాలి, మీ సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలి, ఇంటి ఆవరణలో, హాల్లో లైట్ వెలిగేలా చూడాలి, ఊరుకు వెళ్లే ముందు స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని నర్సంపేట సీఐ డి.రమణమూర్తి తెలిపారు.

# బైకులు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు





**వరంగల్ వాయిస్, రేగొండ :** మండల పోలీస్ స్టేషన్ పరిధిలో సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎదురెదురు బైకులు ఢీకొని ఇద్దరు యువకులు తీవ్ర గాయాల పాలయ్యారు. సంఘటన విషయాన్ని అందుకున్న108 సిబ్బంది హుటాహుటిన వెళ్లి ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నట్లు వాహన సిబ్బంది దేవేందర్ తెలిపారు. రేగొండ మండల కేంద్రంలోని జగ్గయ్యపేట రోడ్డుకు సాయంత్రం జరిగిన బైక్ యాక్సిడెంట్లు ఇద్దరు తీవ్రంగా గాయపడగా వారిని ప్రథమ చికిత్స అందిస్తూ 108 అంబులెన్స్ ద్వారా ఎంజీఎం హాస్పిటల్ కు తరలించడం జరిగిందనీ, గాయపడ్డ కొమ్మరాజు సందీప్ (27) నిజాం పల్లె, సాదు ప్రదీప్ కుమార్ (32 ) చెల్పూరు గ్రామం ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడం వల్ల ఇద్దరు వ్యక్తులకు తలకు తీవ్రమైన గాయాలయ్యాయని తెలుసుకున్న 108 దేవేందర్ సిబ్బంది ప్రథమ చికిత్స అందిస్తూ ఎంజీఎంకు తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

# ఫార్మసిస్ట్ ల సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశం ఐఎంఏ హాల్ లో వరంగల్ డీఎంహెచ్ ఓ డా.బి. సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డా.బి.రవీంద్ర నాయక్ హాజరయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ, వరంగల్, హనుమకొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఫార్మసిస్ట్స్ ముఖ్యమైన సమస్యలు, ఆయూష్ డిపార్ట్మెంట్ లో 308 ఫార్మసిస్ట్స్ పోస్ట్ లను, డిప్లొమా ఫార్మసీ, బీ.ఫార్మసీ, ఎం.ఫార్మసీ చేసిన వారికే ఇచ్చేలా ప్రభుత్వానికి రిఫర్ చేయాలని, అలాగే అన్నీ జోన్స్ గ్రేడ్ వన్, ఫార్మసీ సూపర్ వైజర్స్ ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలని వినతి పత్రంలో డిమాండ్ చేశారు. మిగితా 20 డిమాండ్లను కూడా వెంటనే పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించడంతో పాటు ఫైల్స్ పుట్ అప్ చేసి ప్రభుత్వానికి పంపుతానని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డా.బి.రవీంద్ర నాయక్ తెలిపారు. అలాగే అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డా.బి.రవీంద్ర నాయక్, డీఎంహెచ్ఓ డా.బి.సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రేమ్ సాగర్, యం.అవినాష్, సీనియర్ ఫార్మసిస్ట్ నార్ల వేణు, ఉపాధ్యక్షులు బి.సుజాత, వెంకన్న, రెండు జిల్లాల ఫార్మసిస్ట్స్ పాల్గొన్నారు.

# తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా పెళ్లి ఉపేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల అసోసియేషన్ రాష్ట్ర సమావేశం అమీర్ పేటలోని అపోలో స్పెక్ట్ర హాస్పిటల్ లో జరిగింది. పలు జిల్లాల నుండి వచ్చిన సభ్యులు వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు .రాష్ట్రంలో సంఘాన్ని బలోపేతం చేయాలని సభ్యులు అన్నారు. అనంతరం రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా వరంగల్ కి చెందిన పెళ్లి ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గొంగళ్ళ అశోక్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కొన్ రెడ్డి మల్లా రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షుడిగా గంజి ఈశ్వర లింగం, గౌరవ అధ్యక్షుడిగా డా.దాసరి ప్రసాద్ రావు, అసోసియేట్ అధ్యక్షులుగా నాగేశ్వర్ రావు, డా.వరికి పండ్ల అశోక్, చల్ల రాంచరణ్, కోశాధికారిగా లింగాల విజేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా చారు గుంట్ల నర్సింహ రావు, బానోత్ ప్రేమ్ లాల్, వెంకట్ రమణ, తాటి పల్లి జనార్దన్ రెడ్డి, కొలను పాక లక్ష్మి నర్సయ్య, ఉపాధ్యక్షులుగా చంద్ర శేఖర్, భోగి సుజాత, మునిగాల పద్మ, నాగేశ్వర్ రావు, ఖుర్షీద్ పాషా, కరేటి శంకర్ రావు, మంద రవీందర్, ప్రచార కార్యదర్శిగా కామిడి సతీష్ రెడ్డి, వారణాసి మోహన్, నరేందర్, ఆడేపు రాజేంద్ర ప్రసాద్, గౌరవ సలహా దారులుగా రాధా కృష్ణ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా డా ప్రసాద్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కుల సంఘాల సహకారం తీసుకుని నేత్ర, శరీర అవయవ దాతల అసోసియేషన్ ను బలోపేతం చేయాలన్నారు. యువతకు అవగాహన కల్పించడానికి నేత్ర, శరీర, అవయవ దాతల అసోసియేషన్ ముందుండాలని కోరారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, గత రెండేళ్ల నుంచి జరిగిన కార్యక్రమ నివేదికను ప్రవేశ పెట్టారు.

# సంకీర్తన మండలి శోభాయాత్రను విజయవంతం చేయాలి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** ఈనెల 30న హనుమకొండలో పబ్లిక్ గార్డెన్స్ నుంచి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వరకు చిన్నజీయర్ స్వామి పర్యవేక్షణలో నిర్వహించనున్న సంకీర్తన మండలి శోభాయాత్రను విజయవంతం చేయాలని వికాస తరంగిణి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బచ్చు రాధాకృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం వికాస తరంగిణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తి మార్గంలో ప్రయాణిస్తున్న వివిధ సంప్రదాయాలకు చెందిన కళారూపాలను పరిరక్షించుకోవడం కోసం ఈ కార్యక్రమాన్ని చిన్నజీయర్ స్వామి నిర్వహిస్తున్నారని అన్నారు. భక్తి కళా సంఘాలను సంఘటితం చేయడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి బాధ్యులు ఆరుట్ల కేశవమూర్తి, ఆరుట్ల మాధవమూర్తి, పోలు రాజేష్ కుమార్, నాగ బండి శివప్రసాద్, జనగాం సాంబయ్య, మునుకుంట్ల సతీష్, పుష్పలీల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

## ■ ముఖ్యఅతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్ గ్రామ సమీపంలోని మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ 3వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ నడుమ పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే నాగరాజుకు యాజమాన్యం పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికగా అనంతరం విద్యార్థుల గౌరవ వందనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే, చైర్మన్, అధ్యక్షులు డైరెక్టర్స్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం స్కూల్ చైర్మన్, డైరెక్టర్లు ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజుకు బహుమతి ప్రదానం చేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ జోస్ నేదుముద్దన్, స్కూల్ అధ్యక్షులు గండ్ర సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.



# ఆ పనైనా మానేస్తారు కానీ.. సినిమాలు చూడటం మానరు

## { రాశిఖన్నా }



'ది సబర్మతి రిపోర్ట్' సినిమాతో ఇటీవల సూపర్ హిట్ అందుకుంది నటి రాశి ఖన్నా. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన ఈ భామ ప్రస్తుతం బాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన విషయం తెలిసిందే. షాహిద్ కపూర్ నటించిన ఫర్జీతో పాటు విక్రాంత్ మస్సే 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రాలతో మంచి హిట్లు అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న తెలుసుకదా సినిమాతో పాటు తమిళంలో అగాథియా అనే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తుంది ఈ భామ. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు సౌత్ సినిమా అభిమానులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాశి మాట్లాడుతూ.. దక్షిణాదిలో సినిమా అభిమానులు ఎక్కువ అక్కడ హీరోలని దేవుడి లాగా కోలుస్తారు. సినిమా విడుదల అప్పుడు పండుగల భావిస్తారు. అందుకే సౌత్‌లో ప్రేక్షకులు తిండి అయిన మానేస్తారు ఏమో కానీ సినిమాలు చూడడం మాత్రం ఆపారు. అదే నార్త్‌లో ప్రజలు సినిమాలు పక్కన పెట్టి మిగతా వాటికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు. ఆ తర్వాత సినిమాలు చూస్తారు అంటూ రాశి ఖన్నా చెప్పుకోచ్చింది.




## ఆ ఊరి అమ్మాయితోనే ప్రభాస్ పెళ్లి

ఆసక్తిగా మారిన రాంచరణ్ కామెంట్

టాలీవుడ్‌లో మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్ ఎవరైనా ఉన్నారంటే.. అది మన డార్లింగ్ రెబల్ స్టార్ ప్రభాస్ మాత్రమే. ఆయన పెళ్లి కోసం ఒక్క తెలుగు రాష్ట్రాలే కాదు.. దేశమంతా ఎదురుచూస్తోంది. ప్రపంచంలోని ఫ్యాన్స్ కూడా ప్రభాస్ పెళ్లి ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. అయితే ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్‌ను రెబల్ స్టార్ పెళ్లాడుతారని అనేక వార్తలు వచ్చాయి. కానీ ఇప్పటి వరకు అలాందేమీ జరగలేదు. ఓ రెండేండ్ల క్రితం భీమవరానికి చెందిన రాజుల అమ్మాయిని పెళ్లాడుతారని వార్తలు షికారు చేశాయి. ఈ వార్తలు కూడా గాసిప్‌గానే మిగిలిపోయాయి. ఇప్పుడు మళ్లీ ప్రభాస్ పెళ్లిపై వార్తలు షికారు చేస్తున్నాయి. ప్రభాస్ పెళ్లిపై మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హింట్ చేశారు. 'గేమ్ ఛేంజర్' సినిమా ప్రమోషన్స్ కోసం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్.. బాలకృష్ణ 'అన్ స్టాపబుల్' షోలో ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. బాలయ్య.. ప్రభాస్ పెళ్లి గురించి ప్రస్తావన తీసుకురాగా ప్రభాస్ ఫ్యాన్స్‌కు తీపి కబురు అందించారు. అవును.. షోలో ప్రభాస్ ఏ ఊరి అమ్మాయిని పెళ్లి చేసుకోనున్నాడో చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ అమ్మాయి ఎవరో కాదు.. పదహారు అణాల తెలుగు అమ్మాయి. పశ్చిమ గోదావరి జిల్లా గణపవరంకు చెందిన అమ్మాయిని ప్రభాస్ పెళ్లాడబోతున్నట్లు చరణ్ వెల్లడిరచినట్లు సమాచారం. దీంతో ఈ వార్తలు సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నాయి. కాగా, ప్రభాస్ ఫ్యాన్స్ ఈ వార్త నిజం కావాలని గట్టిగా కోరుకుంటున్నారు. త్వరలోనే ప్రభాస్‌ను పెళ్లిపీటలపై చూడాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## ఆ నొప్పులు సరదాగా ఉంటాయ్ ..

టాలీవుడ్ హీరోయిన్ సమంత.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. తనకు సంతోషం కలిగినా, బాధ కలిగినా.. ప్రతీ విషయాన్ని ఆమె తన అభిమానులతో సోషల్ మీడియాలో పంచుకుంటుంది. అలానే తాజాగా సమంత సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఇటీవల తాను చికెన్ గున్యా వ్యాధి బారిన పడినట్లు సమంత తెలిపింది. అయితే ప్రస్తుతం ఆ వ్యాధి నుంచి కోలుకుంటున్నట్టు ఆమె వెల్లడిరచింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ జిమ్‌లో వర్కౌట్స్ చేస్తున్న ఓ వీడియోను సమంత్ షేర్ చేసింది. చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్లనొప్పులు నుంచి కోలుకోవడం అనేది చాలా ఫన్‌గా ఉంటుందంటూ ఆ బ్యూటీ రాసుకొచ్చారు. సమంత త్వరగా కోలుకోవాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. గతంలో సమంత మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడిన సంగతి తెలిసిందే. ఖుషి మూవీ టైమ్‌లో తాను ఈ వ్యాధి బారిన పడినట్లు ఆమె తెలిపింది. అప్పట్నుంచి తన ఆరోగ్యం క్షీణించిందని చెప్పింది. మయోసైటిస్ చికిత్స కోసం మెడిసిన్స్, ఆయుర్వేదం, భూటాన్‌లో ప్రకృతి వైద్యం ఇలా రకరకాల పద్ధతుల్ని సమంత ప్రయత్నించింది.





## దూసుకుపోతున్న గేమ్‌ఛేంజర్

### మొదటిరోజే రూ.186 కోట్లకు పైగా వసూళ్లు

రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించి అలరించాడు. అయితే ఈ సినిమా తొలిరోజే రికార్డు కలెక్షన్లు అందుకుంది. మొదటిరోజు ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.186 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ ఫీట్ సాధించిన టాప్ టెన్ ఇండియన్ సినిమాలలో గేమ్ ఛేంజర్ కూడా నిలిచింది. ఇక మొదటి రోజు అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాలు చూసుకుంటే.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ది రూల్ చిత్రం మొదటి స్థానంలో ఉంది. ఈ చిత్రం ఫస్ట్ రోజు రూ.294 కోట్ల వసూళ్లను రాబట్టింది. పుష్ప తర్వాత రాజమౌళి ఆర్‌ఆర్‌ఆర్ (రూ.223 కోట్లు), బాహుబలి 2(రూ.214 కోట్లు) చిత్రాలు ఉన్నాయి.

### ఇంటికి వచ్చిన అభిమానులకు భోజనం పెట్టిన రామ్‌చరణ్

అయితే ఈ సినిమా ఇంతటి విజయం సాధించిన సందర్భంగా మెగా అభిమానులంతా కలిసి రామ్ చరణ్ ఇంటికి పోటెత్తారు. అభిమానుల రాకతో మెగా కంపౌండ్ మొత్తం సందడి సందడిగా మారింది. రామ్ చరణ్ కూడా తన భవనం పైన నుంచి అభిమానులను పలకరించాడు. అయితే ఎంతోదూరం నుంచి వచ్చిన అభిమానుల కోసం రామ్ చరణ్ భోజనం ఏర్పాటు చేశాడు. అభిమానులకు ఏం కావాలో దగ్గరుండి చూసుకోమని రామ్ చరణ్ తన సిబ్బందికి చెప్పినట్లు తెలుస్తుంది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## మోకాళ్ల మీద తిరుమల మెట్లు ఎక్కిన నందినిరాయ్

బిగ్‌బాస్ ఫేం నందినిరాయ్ మోకాళ్ళ మీద తిరుమల మెట్లు ఎక్కి దైవ దర్శనం చేసుకుంది. నందిని రాయ్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సినిమాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ సోషల్ మీడియాలో కొత్తకొత్త లుక్స్‌లో కనిపిస్తూ అందరి మతులు పోగొడుతుంది. అయితే ఈ భామకి దైవ చింతన ఎక్కువేనని ప్రకటించిన విషయం తెలిసిందే. తనకు సమయం దొరికినప్పుడల్లా తిరుమలకి వెళుతుంది ఈ భామ. అయితే తాజాగా నందిని రాయ్ తిరుపతి వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంది. తొలి ఎకాదశి సందర్భంగా.. మెట్ల మార్గంలో మోకాళ్లపై ఏడుకొండలపైకి చేరుకొని.. తిరుమలేశుడిని దర్శించుకుంది. అద్భుతమైన అనుభవం.. దేవుడికి కృతజ్ఞతలు చెప్పలేకుండా ఉండలేకపోతున్నా.. మోకాళ్లపై కొండపైకి వెళ్లి గోవిందుడి ఆశీస్సులు పొందానంటూ వీడియోను షేర్ చేసింది. కాగా ఈ వీడియో ఇపుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఈ భామ తెలుగులో మాయ, మోసగాళ్లకు మోసగాడు, సిల్లీ ఫెలోస్, శివరంజనీ చిత్రాల్లో నటించింది. వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో గాలివాన వెబ్ సిరీస్ కూడా చేసింది. స్పెషల్ సాంగ్‌లో కూడా మెరిసింది నందినీ రాయ్. ఈ హైదరాబాదీ భామ తెలుగుతోపాటు కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో కూడా నటించింది.





WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శనివారం, జనవరి 11, 2025



# వాణి స్కూల్ లో ముందస్తు సంక్రాంతి

- బోగి మంటలు వేసిన పంతుల్లు
- పతంగులు ఎగురేసిన విద్యార్థులు
- ఆకట్టుకున్న రంగవల్లులు

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఎస్ఆర్ఆర్ తోటలోని వాణి విద్యానికేతన్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సామల స్వరూప ఆధ్వర్యంలో బోగి మంటలు వేయడంతోపాటు చిన్నారులకు బోగి పళ్లు పోశారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పతంగులు ఎగురవేయగా, విద్యార్థినిలు రకరకాల రంగవల్లులతో సందడి చేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సంప్రదాయాలను తరతరాలకు అందించడానికి వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమలో పాఠశాల కరస్పాండెంట్ సామల సుధాకర్, డైరెక్టర్ సామల మురళీకృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు

## ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వద్ద నాకున్న మంచి పేరును చూసి కొంతమంది ఓర్వలేక కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఆగ్రహించారు. ఈ సందర్భంగా వరంగల్ వాయిస్ తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడి పదవి ఇవ్వలేదనే అక్కసుతో భూ దందాలకు పాల్పడుతున్నాడని ఎమ్మెల్యేగా గెలిచిన నుండి పనిగట్టుకొని మరి తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాజకీయంగా దెబ్బ తీసే విధంగా, చెడ్డ పేరు వచ్చేలాగా కుట్ర చేస్తున్నారు. భూదందాలకు పాల్పడుతున్నానని సోషల్ మీడియాలో కావాలని దుష్ప్రచారం చేశారన్నారు. సూర్యాపేటలో 2012 సంవత్సరంలో హాస్పిటల్ నిర్మాణం కోసం స్థలం కొన్నాను. ఆ భూమికి సంబందించిన భూ యజమాని మరణించిన అనంతరం ఫేక్ డాక్యుమెంట్ సృష్టించి నేడు ప్రెస్ మీట్ కావాలని పెట్టించారన్నారు. ప్రెస్ మీట్ పెట్టిన ప్రముఖ వ్యక్తి అసలు పేరు సుధాకర్ రావు కానీ, సూర్యాపేటలో లక్ష్మికాంతరావుగా చెలామణి అవుతున్నాడని, ఇప్పటి వరకు చాలా తప్పుడు ప్రత్రాలు తయారుచేసి లక్ష్మికాంతరావు భూ కబ్జాలకు పాల్పడుతున్నాడన్నారు. సూర్యాపేట మున్సిపల్ పరిధిలో లక్ష్మికాంతరావు చాలా భూ కబ్జాలకు పాల్పడ్డాడు. భూమి కొన్న తర్వాత భూయజమానులపై ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడంలో లక్ష్మికాంతరావు సిద్ధహస్తుడన్నారు. ప్రజలు ఇటువంటి మెసెజ్ లు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధికి కేంద్రంగా వరంగల్ నగరం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ వాయిస్,హనుమకొండ : నగరంలోని వడ్డేపల్లి పీజీ ఆర్ గార్డెన్స్ లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న "క్రెడాయి ప్రాపర్టీ షో 3 ఆర్ డి ఎడిషన్ "ను శనివారం ముఖ్య అతిథిలు గా తెలంగాణ రాష్ట్ర రోడ్డు, రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, రెడ్ రాష్ట్ర క్రాస్ ఈసీ మెంబర్ ఈ.వీ శ్రీనివాస్, జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1999 ఢిల్లీలో ప్రారంభమైన క్రెడాయి సంస్థ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ వ్యాప్తంగా రావడం గొప్ప పరిణామం. అభివృద్ధి పరమైన కార్యక్రమాలతో పాటుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం పట్ల మంత్రి అభినందించారు. సగటు మధ్య తరగతి కుటుంబానికి అనుగుణమైన కలల సౌధానికి క్రెడాయి సంస్థ ఒక అద్భుత వేదిక అని అన్నారు. ఈ సంస్థలో గృహ నిర్మాణంతో పాటు గృహోపకరణాలు కూడా అందుబాటులో ఉండటం చాలా గొప్ప విశేషం అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు వారికి అనుగుణమైన అవకాశాలు కలుగుతాయని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని రంగాల అభివృద్ధికి సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయి. హైదరాబాద్ తరువాత అతిపెద్ద రెండో పెద్ద నగరం వరంగల్, హనుమకొండ, ఖాజీపేట త్రినగరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రెడాయి సంస్థ వరంగల్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మురళి కృష్ణ రెడ్డి, నేషనల్ ఈసీ మెంబర్ రామచంద్రారెడ్డి, క్రెడాయి వరంగల్ సంస్థ ఉపాధ్యక్షులు ఎన్.అమరేందర్ రెడ్డి, ఎస్.అమర్ లింగేశ్వర్ రావు, ఎం.రవీందర్ రెడ్డి, సాధారణ కార్యదర్శి జె.మనోహర్, సంయుక్త కార్యదర్శి ఎల్.రజినీకాంత్ రెడ్డి, ఎం.రాజ్ కుమార్, జి.రాజేందర్ రెడ్డి కోశాధికారి ఎ.వెంకట మల్లా రెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రటరీ వరుణ్ కుమార్ అగర్వాల్, యూత్ వింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.








# జూపార్క్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని
- కాకతీయ జంతు సంరక్షణ శాలకు రెండు పులులు, అడవి దున్నలు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని హంటర్ రోడ్డు కాకతీయ జంతు సంరక్షణ శాల (జూ పార్క్ )లో ప్రజా సందర్శనార్థం రెండు పులులను, అడవి దున్నలను రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, పీసీసీఎఫ్ వైల్డ్ లైఫ్ తెలంగాణ అధికారి యెలుసింగ్ మేరు విడుదల చేశారు. ఈ సందర్భంగా అందరూ జూ మొత్తం కలియతిరిగి పరిశీలించారు. రెండు పులులకు కరీనా, శంకర్ గా నామకరణం చేశారు. ఎంతో చరిత్ర కలిగిన వరంగల్ జూపార్క్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల సందర్శనార్థం పార్క్ ఆవరణ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని, ప్రజల ఆహ్లాదం వినోదం కోసం మేము ఎప్పుడు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కాకతీయ జంతు ప్రదర్శనశాల సంరక్షణలో మంత్రులు, ఎమ్మెల్యే, చైర్మన్, మేయర్ ఆర్థికపరమైన సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ఈసీ మెంబర్ ఈవీ శ్రీనివాస్, డీఎఫ్ఓ లావణ్య, సీసీఎఫ్ భద్రాద్రి సర్కిల్ అధికారి భీమా నాయక్, నెహ్రూ జూలాజికల్ పార్క్ డైరెక్టర్ సునీల్, వరంగల్ డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, విజిలెన్స్ డీఎఫ్ఓ ముకుంద్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సీఐటీయూ చొరవ



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** హనుమకొండలో తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో అన్ మాన్ కార్మికుల సమస్యలపై శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజీఈఈయు–సీఐటీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బూర వరుణ్ గౌడ్ మాట్లాడుతూ నేడు అన్మాన్ కార్మికులు బ్యాంకు నుంచి నేరుగా వేతనాలు తీసుకుంటున్నారంటే అది సీఐటీయూ చొరవ వల్లనే అని చెప్పారు. ఈ కార్యక్రమం లో సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి, ఎన్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, వెంకటరాజు, సీఐటీయూ ఎంపీడీసీఎల్ కంపెనీ గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.



Congress party office attender

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com